

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 27 మే 2025 - పేజీలు 8


## యువకులపై తెనాలి
# పోలీసుల జులుం

- నడిరోడ్డుపై అరికాళ్ళలో లాఠీతో కోటింగ్
- పోలీసుల చర్యని తప్పుపడుతున్న ప్రజా సంఘాలు
- విచారణ జరుపుతామన్న తెనాలి డీఎస్పీ

తెనాలి, మేజర్ న్యూస్ : అమాయక దళిత, మైనారిటీల యువకులపై తెనాలి ఐతానగర్ నడిరోడ్డులో అందరూ చూస్తుండగా పోలీసుల జులుం ప్రదర్శించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెనాలి పట్టణంలో ఆలస్యంగా వెలుగుచూసిన ఈ సంఘటనపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. దళిత సంఘాలు సంఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తుండగా కొన్ని ప్రజాసంఘాలు పోలీసుల ధోరణిపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నేరస్థులను శిక్షించడానికి చట్టాలు, కోర్టు ఉండగా పోలీసులు చట్టం తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని విమర్శిస్తున్నారు. ఆలస్యంగా ఆధారాలతో వీడియో సోషల్ మీడియాలో వెలుగులోకి రావడంపై సదరు పోలీసు అధికారుల్లో గుబులు నెలకొంది. ఈ సంఘటనలో జిల్లా ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వివరాలు ఇలా ఉన్నాయి. పేట్టణంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న. కన్నా చిరంజీవి అనే కానిస్టేబుల్ ను పట్టణంలోని ఐతానగర్ కు చెందిన నలుగురు యువకులు దాడిచేశారు. దీంతో కానిస్టేబుల్ పిర్యాదు మేరకు ఐతానగర్ కు చెందిన చేబ్రోలు జాన్ విక్టర్, షేక్ బాబూలాల్, దోమా రాకేష్ తో పాటు మరో యువకుడు గంజాయి మత్తులో దాడిచేశాడు. దాడికి పాల్పడినవారిలో ముగ్గురు యువకులను పట్టణంలోని ఐతానగర్ ప్రాంతంలోని ప్రధానకుడల్లలో త్రిప్పుతూ పోలీసులు వారికి తమదైన శైలిలో బుద్ధి చెప్పారు. ఈ సంఘటన జరిగి సుమారు నెలరోజులుపైగా గడుస్తున్నది. తాజాగా సోమవారం సోషల్ మీడియాలో పోలీసులు దళిత యువకులను బహిరంగంగా తమదైన శైలిలో కోటింగ్ ఇస్తున్న వీడియో ప్రసారమయ్యాయి. దీంతో విషయం బహిర్గతం అవ్వడంతో దళిత సంఘాలు సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు కానిస్టేబుల్ దళిత యువకులను డబ్బులు డిమాండ్ చేశాడని ఇవ్వకపోతే గంజాయి వంటి అక్రమ కేసులు బనాయిస్తామని తాను పనిచేస్తున్న స్టేషన్ ఉన్నతాధికారి పేరుతో బెదిరించారని ఆరోపిస్తున్నారు. ఇందుకు యువకులు నిరాకరించడంతో అక్రమ కేసులు పెట్టారని దళిత సంఘాలు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసుల వైఖరి మాత్రం సదరు యువకులపై గంజాయి సేవించడం, అమ్మడం, దొంగతనాలకు పాల్పడిన వంటి కేసులు ఎక్కువగా ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు. యువకులు తప్పుచేస్తే కఠినంగా శిక్షపడేలా చూడాల్సిన పోలీస్ ఉన్నతాధికారులు



బహిరంగ ప్రదేశాల్లో అరికాలి కోటింగ్ ఇవ్వడం, మోకాళ్లపై బూటు కాలితో నిలబడడం వంటి చర్యలకు పాల్పడడం చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు పై అధికారులు, రాజకీయ నాయకుల మెప్పులు పొందడానికి అమాయకమైన దళిత, మైనారిటీలపై జులుం చూపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అగ్రకుల, రాజకీయ నాయకులకు లోబడి ఉన్న వ్యక్తులను యదేచ్ఛగా వదిలేస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఈ సంఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, మైనారిటీ సంఘాలు, కుల సంఘాలు కోరుతున్నారు.

**సంఘటనపై విచారణ జరుపుతున్నాం : డీఎస్పీ బి జనార్ధనరావు**

సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న సంఘటనపై విచారణ జరుపుతున్నాం. సదరు యువకులపై గంజాయి అమ్మకం, సేవించడం, డెకాయిట్ వంటి కేసులు ఉన్నాయి. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు విచారణ జరిపి నివేదిక అందిస్తాం.




# ప్రజా ఫిర్యాదులను పూర్తిగా పరిష్కరించండి

- అధికారులను ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- భూ సమస్యలే ఎక్కువగా వస్తున్నాయి
- అర్జీదారుల సమస్యలు తెలుసుకున్న మంత్రి
- దివ్యాంగుల వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరించిన మంత్రి
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఇకనుంచి గోల్డెన్ డేగా నిర్వహణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందించే ది చాలా నిరుపేద కుటుంబాల వారని, ఎక్కువగా భూ సమస్యలు, స్థానిక సమస్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీలు అందించడం జరుగుతుందని, వారు అందించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిస్కరించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో **మిగతా 3వ పేజీలో**

# వర్షాల వల్ల ఇబ్బంది లేకుండా ముందుగా ఇసుక నిల్వ ఉంచండి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో వర్షాకాలంలో ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అవసరమైన ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని డిఆర్‌సి సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమావేశ ఎజెండా అంశాలకు సంబంధించి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుంచి వైకుంఠపురం వరకు నావిగేషన్ ఛానల్ 4 లో ఇసుక త్రవ్వకాలకు సంబంధించి సర్వే పూర్తి అయిన వెంటనే పెనుమాక, రాయపూడి, వెంకటాయపాలెం, లింగాయపాలెం, బోరుపాలెం, అబ్బురాజుపాలెంలో ఇసుక పూడికతీతకు బోట్స్ మెన్ సొసైటీకి కేటాయింపుపై సాంకేతిక నివేదికను వారంలో అందించాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. లింగాయపాలెం స్టాక్ పాయింట్‌ను నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు పెండింగ్ లో ఉన్న ఇసుక లిఫ్టింగ్ చార్జీలను తహశీల్దారు నుంచి నివేదిక అందించిన వెంటనే మంజూరు చేయాలన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో జిల్లా అవసరాలకు అనుగుణంగా స్టాక్ యార్డులలో ఇసుక నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి డి శ్రీ వెంకట సాయి , గుంటూరు ఆర్‌టిఓ శ్రీహరి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా పంచాయతీ అధికారి సాయి కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఇ.ఇ. కేసి డివిజన్ కన్జర్వేటీవ్ రవి కిరణ్, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండి.నజీమా బేగమ్, ఆర్డిఓ కే.శ్రీనివాస రావు , కొల్లిపర , తాడేపల్లి తహశీల్దార్లు సిద్ధార్ధ, డి.సీతారామయ్య , ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## అభ్యుదయ వాది రఘుపతి వెంకటరత్నం నాయుడు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** కాపు హాస్టల్ లో మహానుభావుడు,విద్యావేత్త, బ్రహ్మ రుషి, సామాజిక సుధారకుడు రఘుపతి వెంకటరత్నం నాయుడు వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకుని తెలగ అభ్యుదయ సంఘం నాయకులు రఘుపతి వెంకటరత్నం నాయుడుకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాపు నాయకులు బాలిశెట్టి విజయకుమార్, డేగల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.ఆయన మహిళా విద్యను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర వహించారని వక్తలు కొనియాడారు. కుల, మత అతీతంగా విద్య అందాలనే దృఢనిశ్చయంతో, తన జీతాన్ని పేద విద్యార్థుల కోసం విరాళంగా ఇచ్చి గొప్ప ఉదారతను చాటుకున్నారని చెప్పారు. విద్యను ఒక సాధనంగా భావించి సమాజాన్ని మార్పు దిశగా నడిపించిన మహానుభావుల్లో ఆయన అగ్రగామిగా నిలుస్తారని చెప్పారు.ఆయన చేసిన సేవలకు గుర్తుగా గుంటూరు కాపు హాస్టల్‌కు ఆయన పేరు పెట్టారు.ఈ కార్యక్రమంలో కాపు నాయకులు బాలిశెట్టి విజయకుమార్, డెగల వెంకటేశ్వరరావు, వూరిబండి శ్రీకాంత్, కూటాల కృష్ణ ,ఊరుబండి కృష్ణా మూర్తి,శ్రీగిరి నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు రఘుపతి వెంకటరత్నం నాయుడుని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వారు సూచించారు.

## ప్రజా సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా నమోదు చేసుకోవచ్చు

**పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి ఫిర్యాదులను నేరుగా నరసరావుపేటలో కలెక్టర్ కార్యాలయంలో లేదా ఆయా మండలాల్లో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కర వేదిక లో గాని ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. పరిష్కార వేదికకు హాజరు కాలేని వారు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి ఫిర్యాదుల నమోదు చేయించుకోవచ్చని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఇచ్చిన ఫిర్యా దులకు సంబంధించిన స్థితిని తెలుసుకు నేందుకు మరియు సమాచారం తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ చెప్పారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో అర్జీలు నేరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## నేడు చేబ్రోలులో యోగాంధ్ర కార్యక్రమం

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మంగళవారం, ఉదయం 8 గంటలకు , చేబ్రోలు గాలిగోపురం దగ్గర ఉన్న కమ్యూనిటీ హాలులో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చేబ్రోలు ఎంపీడీవో సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## అభ్యుదయ వాది రఘుపతి వెంకటరత్నం నాయుడు




గుంటూరు, మేజర్ న్యూస్ : కాపు హాస్టల్‌లో మహానుభావుడు, విద్యావేత్త, బ్రహ్మ రుషి, సామాజిక సుధారకుడు రఘుపతి వెంకట రత్నం నాయుడు వర్ధంతిని సోమ వారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకుని తెలగ అభ్యుదయ సంఘం నాయకులు రఘుపతి వెంకటరత్నం నాయుడుకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాపు నాయకులు బాలిశెట్టి విజయకుమార్, డేగల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.ఆయన మహిళా విద్యను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర వహించారని వక్తలు కొనియాడారు. కుల, మత అతీతంగా విద్య అందాలనే దృఢనిశ్చయంతో, తన జీతాన్ని పేద విద్యార్థుల కోసం విరాళంగా ఇచ్చి గొప్ప ఉదారతను చాటుకున్నారని చెప్పారు. విద్యను ఒక సాధనంగా భావించి సమాజాన్ని మార్పు దిశగా నడిపించిన మహానుభావుల్లో ఆయన అగ్రగామిగా నిలుస్తారని చెప్పారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా గుంటూరు కాపు హాస్టల్‌కు ఆయన పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు బాలిశెట్టి విజయకుమార్, డెగల వెంకటేశ్వరరావు, వూరిబండి శ్రీకాంత్, కూటాల కృష్ణ ,ఊరుబండి కృష్ణా మూర్తి,శ్రీగిరి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు రఘుపతి వెంకటరత్నం నాయుడు గారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వారు సూచించారు.

# అన్నదాత సుఖీభవ పథకంపై వీడియో కాన్ఫరెన్స్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , సిసిఎల్ఏ జయలక్ష్మి , వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు, అన్నదాత సుఖీభవ పథకంపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ లో వాస్తవంగా పంటల సాగు చేస్తున్న కౌలు రైతులు అందరికీ సిసిఆర్సీ కార్డులు అందించేం దుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు సుమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించా లన్నారు. అర్హత ఉన్నవారికే సిసిఆర్సీ కార్డులు అందించేలా మండల జిల్లా స్థాయి వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హులైన రైతులు వివరాలను వెబ్ ల్యాండ్ లో గ్రామ, మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో వెరిఫై చేసిన జాబితాలను రెండు రోజుల్లో అందించాలన్నారు. వెబ్ ల్యాండ్ రైతుల ఆధార్ నెంబర్లు తప్పులు ఉంటే రెవిన్యూ అధికారుల ద్వారా సరి చేయించి వివరాలను అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుంటూరులో అభివృద్ధికి అగ్ర తాంబూలం

- అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి
- గత పాలనలో అధ్వానంగా రోడ్లు
- మురుగునీటి వ్యవస్థ 10 నెలల కాలంలోనే మార్పు
- రూ.2.43 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో ప్రతి వీధిలోనూ అభివృద్ధికి అగ్ర తాంబూలం అందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని నెహ్రూ నగర్ 7 లైను,, వెంగళరావు నగర్ 2 లైను, శివ నాగరాజు కాలనీ 11 లైన్లలో రూ. 2.43 కోట్లతో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దోచుకో–దాచుకో అనే సిద్ధాంతంతో పని చేశారని, దీంతో ఎక్కడ చూసినా అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. ఏ వీధిలోకి వెళ్లినా గుంతల రోడ్లు ఆహ్వానం పలికేవని, వాహనదారులు కిందపడి ఎముకలు విరగొట్టుకునే వారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 10 నెలల్లోనే గుంతల రోడ్లన్నీ పూడ్చేశామని తెలిపారు. అధ్వానంగా మారిన సీసీ రోడ్లు, మురుగు కాలువల స్థానంలో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రోడ్లు, సీసీ డ్రెయిన్లతో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరాన్ని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కలిసి పని చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కనకదుర్గ, గుడిపల్లి వాణి, రాజా మాస్టర్, బత్తిని శంకర్, వేములకొండ శ్రీను, గుడిమెట్ల దయారత్నం, ఆనంద్, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నరసింహారావు, కొనకళ్ళ సత్యం, ఎర్ర గోపి నాగేశ్వరరావు, సింధు, కొండూరి కిషోర్, పొదిలి వెంకటేశ్వర్లు, గుండి నరసింహారావు, జానీ, వంగర ఏడుకొండలు, జనసేన నేత పులిగడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను తక్షణమే పపరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన పల్నాడు కలెక్టర్
- బక్రీద్‌లో గోవధ లేకుండా చర్యలు తీసుకోవాలి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీను తక్షణమే సరైన పరిష్కరణ ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కార్యక్రమంలో వచ్చే అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ఐ గాట్ కర్మయోగి యాప్పు జిల్లాలో ఉన్న అన్ని కార్యాలయాల్లో సిబ్బంది పూర్తి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలం దరినీ భాగస్వామ్యలు చేసే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. రానున్న బక్రీదు పండుగ దృష్టిలో ఉంచుకొని గోవధ జరగకుండా చర్యలు చేపట్టా లన్నారు. అదేవిధంగా ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. నాగార్జునసాగర్ నుండి త్రాగు నీటిని విడుదల చేసిన సందర్భంగా సంబంధిత పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే విధంగా చూడాలన్నారు. వాతావ రణంలో వచ్చిన మార్పులు దృష్ట్యా జిల్లాలో అంటు వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని వైద్య, నీటిపారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## దేవాలయాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి : ఎమ్మెల్యేల గళ్ళా మాధవి



**గుంటూరు మేజర్ న్యూస్ :** కాలానుగుణంగా మారిన దైనందీన జీవితంలో ప్రజలు ఆందోళనకర స్థాయిలో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఈ ఒత్తిడి నుంచి బయటపడాలంటే నిత్య దైవారాధాన ఒక్కటే మార్గమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. హనుమజ్జయంతి మహోత్సవాల్లో భాగంగా శ్రీనివాసరావుతోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సోమ వారం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవనం కొనసాగించవచ్చన్నారు. దేవాలయాల అభివృద్ధికి దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. సమస్యత్మాక ప్రాంతమైన శ్రీనివాసరావుతోట చుట్టుపక్కల ప్రాంతాల్లో దైవ చింతన పెంపొందేలా కృషి చేస్తున్న ఆలయ కమిటీ వారిని మాధవి అభినందించారు. తొలుత మాధవికి ఆలయ పూజారి కోగంటి పవన్ కుమార్, మహిళా భక్తులు ఘన స్వాగతం పలికారు. మహోత్స వాల్లో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పుప్పాల నాగయ్య, నారదాసు కోటేశ్వరరావు, పత్తి కొండలు, శివ నాగేశ్వరావు, నరసింహా రావు, తోట శంకరరావు, రాసంశెట్టి బుజ్జి, రాయల్, కోటేశ్వరరావు, ఆంజనేయులు, మోహన్ దాస్, కనకమహాలక్ష్మి , కేశవదాసు , పాలకాయల శివ , ఆళ్ళ హరి, రాజేశ్వరి, కోటేశ్వరి పాల్గొన్నారు.

# వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం పోరాటం

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవాలని చూడటం దుర్మార్గమైన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మండిపడ్డారు. సోమవారం సాయంత్రం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానిలోని ఎన్నారై సమీపంలో వక్ఫ్ భూములను జంగాల పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ల్యాండ్ చట్ట సవరణ బిల్లు పాస్ చేసిన తర్వాత ఎన్నారై సమీపంలో గల సుమారు 75 ఎకరాల వక్ఫ్ భూమిని చేజిక్కించుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఈ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ఆర్డిఓ ప్రభుత్వానికి సిఫారసు చేయటమే ఇందుకు



నిదర్శనమన్నారు. దీనిపై ముస్లిం సమాజం తీవ్ర ఆందోళనతో ఉందని తెలిపారు. రెక్కల కష్టంతో చెమట చిందించి తరతరాలుగా రైతులు సాగు చేసుకుంటూ వస్తున్న భూమిని స్వాధీనం చేసుకోవడం సరికాదన్నారు.వక్ఫ్ భూముల పరిరక్షణకై సిపిఐ పార్టీతో కలిసి వచ్చే అన్ని ప్రజాసంఘాలతో కలిసి పోరాటం చేస్తుందని కౌలు రైతులకు అండగా నిలుస్తుందని జంగాల స్పష్టం చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం విలువైన వక్ఫ్ భూములను లాక్కోవాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. తరతరాల నుంచి ఆ భూములు జీవనాధారంగా ఉన్నాయని తెలిపారు. అటువంటి భూముల్ని ప్రభుత్వం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. రైతులకు సరైన న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంజుమన్ సంస్థ ఆధీనంలో ఉన్న వక్ఫ్ భూములను ఒక్కసారిగా ప్రభుత్వం తీసుకుంటే దీనిపై ఆధారపడిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వక్ఫ్ భూముల పరిరక్షణ విషయంలో అన్ని విధాలా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు బొర్రా నాగేశ్వరరావు, రామినేని చంద్రమోహన్, సుంకర సుబ్బారావు, మర్రి మోహనరావు, సుంకర శంకరరావు, పాలడుగు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రఘుపతి వెంకటరత్నం నాయుడు వర్ధంతి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గోరంట్ల కాపు హాస్టల్లో విద్యావేత్త, బ్రహ్మ రుషి రఘుపతి వెంకటరత్నం నాయుడు వర్ధంతిని సోమవారం తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా విద్యను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర వహించారు. కుల, మత భేదాలకతీతంగా విద్య అందాలనే దృఢనిశ్చయంతో, తన జీతాన్ని పేద విద్యార్థుల కోసం విరాళంగా ఇచ్చి గొప్పతనాన్ని చాటారు. విద్యను ఒక సాధనంగా భావించి




సమాజాన్ని మార్పు దిశగా నడిపించిన మహానుభావులు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా గుంటూరు కాపు హాస్టల్‌కు ఆయన పేరు పెట్టబడింది. కార్యక్రమంలో కాపు, నాయకులు బాలిశెట్టి విజయకుమార్, డెగల వెంకటేశ్వరరావు, వూరిబండి శ్రీకాంత్, కూటాల కృష్ణ , ఊరుబండి కృష్ణమూర్తి, నిస్సాంకర రోహిత్, శ్రీగిరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు రఘుపతి వెంకటరత్నం నాయుడు ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వారు సూచించారు.

# ప్రజా ఫిర్యాదులను పూర్తిగా పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు , లక్ష్మీ కుమారి , డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి , స్టేఫ్ సిఇఓ ఆర్. చంద్రముని , ఆర్డిఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 222 అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందించడానికి వచ్చిన అర్జీదారులతో మంత్రి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అర్జీదారుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ మీడియా వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్నదన్నారు. ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వస్తున్నా యని, గ్రీవెన్స్ కు వచ్చిన పిర్యాదులు అన్నింటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మరొక సారి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తా మన్నారు. అర్జీదారులను మళ్ళీ మళ్ళీ కార్యాలయాలకు తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛను ఉపయోగించుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యమంత్రి కి ఎన్ని అర్జీలు వచ్చాయో , ప్రజా వేదికలో ఎన్ని అర్జీలు వచ్చాయో , రీ సర్వే , గ్రామ సభల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎన్ని అర్జీలు వచ్చాయో డేటా వుందని , వచ్చిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం తక్కువగా వుందని , దానిని పెంచేలా చూడాలన్నారు.

**దివ్యాంగుల చెంతకే వెళ్ళి మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అర్జీలు స్వీకరించారు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందించానికి వచ్చిన దివ్యాంగుల చెంతకే కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ స్వయంగా వెళ్ళి అర్జీలు స్వీకరించారు. గుజ్జనగుండ్లకు చెందిన క్రిష్ణ కుమారి తన కూతురు రాధిక 90 శాతం వికలాంగురాలని , మెడికల్ బోర్డు మంజూరు చేసిన సదరన్ సర్టిఫికేట్ వుందని , ఇంటికి రెండు మీటర్లు ఉన్న కారణంతో గతంలో వచ్చే దివ్యాంగుల ఫించన్ నిలుపుదల చేయడం జరిగిందని , తొలగించిన ఫించన్ ను పునరుద్దరించాలని కోరారు. అలాగే విభిన్న ప్రతిభావంతుల ఆదరణ సేవా సంస్థకు చెందిన విభిన్న ప్రతిభవంతుల నుండి మంత్రి వర్యులు అర్జీలను స్వీకరించారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ లో వున్న వసతి గృహాన్ని తనిఖీ చేయాలని , జిల్లాలో 2016 వికాలాంగుల చట్టం అమలు కావడం లేదని , చట్టం అమలు అయ్యేలా చూడాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు అన్ని కార్యాలయాల్లో స్పెషల్ గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులు అందించిన పిర్యాదులపై మంత్రి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఇకపై గోల్డెన్ డే గా నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీజీఆర్ఎస్ లో అందిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిటీషన్లు బియాండ్ ఎస్-ఎల్ఏ లోకి వెళ్ళకుండా ముందుగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. అర్జీలపై ఎండార్స్ మెంట్ జాగ్రత్తగా చేయాలని, ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎట్టి పరిస్థితిలో గడువులోగా పరిష్కరించాలన్నారు. జిల్లా సంతృప్తి స్థాయిలో 15 వ స్థానంలో వెనుకబడి వుందని , అర్జీల పరిష్కారంలో సమయపాలన పాటిస్తూ నాణ్యతగ పరిష్కరించినపుడే సంతృప్తి స్థాయి పెరుగు తుందన్నారు. అనంతరం అర్జీలు అందించడానికి వచ్చిన దివ్యాంగుల వద్దకు జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ స్వయంగా వెళ్ళి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డ్వామా, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, విజయలక్ష్మీ, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య, డిఎస్ డబ్ల్యూ ఎస్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర, సిపిఓ శేషశ్రీ , డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ , ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 41 కోట్లతో గుంటూరు అభివృద్ధి : మేయర్ కోవెలమూడి



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో సుమారు 41 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 117 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధీపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు, మేయర్ మాట్లాడుతూ వార్డుల వారీగా జరిగే అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం స్థానిక కార్పోరేటర్లకు ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. గుంటూరు నగరంలో కుల మత పార్టీలకతీతంగా ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా నగరంలోని శివారు ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిర్వహించుటకు శంకుస్థాపనలు చేస్తున్నామని, అంతేకాక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వర రావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పల్లెనిద్రను నిర్వహించిన లాలాపేట సీఐ



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్.ఆర్. కాలనీలో సోమవారం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లాలాపేట సీఐ ఏ.వి. శివ ప్రసాద్, ఎస్సై ఎస్.కె. హషీమ్, స్టేషన్ సిబ్బంది పాల్గొని స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో సిఐ ఏవి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాలు, మైనర్ పిల్లలు డ్రైవింగ్, బాల్య వివాహాలు మొదలైన వాటి గురించి కాలనీ ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు యొక్క ఆవశ్యకత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలాపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎల్ ఆర్ కాలనీ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.


## పొన్నూరు పురపాలక సంఘము

**"ఇ"-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

**ఆర్.సి.నెం. 528/2020/ఇ1** — **తేది : 26-05-2025**

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘ నిధులతో వివిధ ప్రదేశములలో సి.సి.రోడ్లు, సి.సి.డ్రైన్లు, గ్రినరీ మరియు వాటర్ సప్లయి పనులకు అర్హత కలిగిన రిజిస్టర్ కాంట్రాక్టర్స్ నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

పనుల సంఖ్య : 37

అంచనాలు విలువ : రూ. 4.09 కోట్లు

1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది మరియు సమయము : 26-05-2025 మ॥ 4.00ల నుండి
2. బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడింగ్‌కు చివరి తేది మరియు సమయము : 09-06-2025 మ॥ 4.00ల వరకు
3. టెండర్లు ఓపెనింగ్ తేది మరియు సమయము : 09-06-2025 మ॥ 4.30లకు

మిగతా వివరములకు www.tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

కమీషనరు
పొన్నూరు పురపాలక సంఘం

# మాచర్లలో జూన్1న తెలుగు సినిమా పాటల పోటీలు

**మాచర్ల మేజర్ న్యూస్ :**



గాన గంధర్వుడు డాఎం ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు డా.ఎస్.పి బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి తెలిపారు. సోమవారం పట్టణం లోని సవేరా లాడ్జి బజార్లో ఉన్న మెడికల్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపికలో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారని,ఎంపికైన గాయనీ గాయకులతో అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు పోటీలు ప్రారంభమవుతా యన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండవ బహుమతి రూ.7,000లు, మూడవ బహుమతి రూ.5,000లు, నాలుగవ బహుమతి రూ.4,000లు, 5వ బహుమతి రూ.3,000 రూపాయల నగదు బహుమతులను అందజేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా ఎంపికైన మరో 20 మంది గాయనీ గాయకులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహు మతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి కళాభిమానులు, కళాపోషకులు సంగీత ప్రియులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కోరారు. ఈ సమా వేశంలో ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు, సహాయ కార్యదర్శి పులుసు శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9505453457, 9573786029, 9866537346 నంబర్లను సంప్రదించాలన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సులకు ఫ్లోరెన్స్ నైటింగేల్స్ పురస్కారాల ప్రధానోత్సవం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయినరామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్లోరెన్స్ నైటిం గేల్ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అబ్దుల్ రెహమాన్, డాక్టర్ సి ఇందిరా , తాడి బోయిన రామస్వామి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 12 వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ను ప్రతి ఏడాది నిర్వహిస్తున్న. నేపథ్యంలో ఈ సంవత్సరము మన నర్సులు మన భవిష్యత్తు అనే నినాదంతో నిర్వహించడం జరిగిందన్నారు . మానవులకు సేవ చేయడానికి భగవంతుడు కల్పించిన అవకాశమే వైద్యరంగం అన్నారు .దీనిలో ప్రధానమైనది నర్సింగ్ వృత్తి అని రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధం ఎంత ముఖ్యమో నర్సులు చేసే సేవ కూడా అంతే ముఖ్యమని అన్నారు .ఫ్లోరెన్స్ నైటింగేల్ 1812 మే 12వ తేదీన ఇటలీలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించిందని అన్నారు .సేవ నేరతి గల ప్రతి నర్సులోనూ ఫ్లోరెన్స్ నైటింగేల్ కలకాలం జీవించి ఉంటుందన్నారు. నర్సులు రోగులు గుర్తించుకోవాల్సిన ఆదర్శ మూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్ అని కొనియాడారు. నర్సింగేల్ చేసిన సేవలకు గుర్తింపుగా మే 12 వ తారీకు నాడు అంతర్జాతీయ నర్సులు దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు .నేటి యువ నర్సులు ఫ్లోరెన్స్ నైటింగేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. దుగ్గిరాల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం, ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సేవా మూర్తులైన ఐదుగురు నర్సులకు ఉత్తమ నర్సు పురస్కారముతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కొంగర జోగేంద్ర ప్రసాద్ ,జెట్టి బాలరాజు, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, షేక్.సుభాని, రిటైర్డ్ ఎస్సై రాధాకృష్ణ మూర్తి, చుండూరు ఉమా మహేశ్వరరావు, కె.నాగయ్య ఎం.వెంకటేశ్వరరావు జె, నరేంద్రనాథ్, టి. శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## భగవద్గీత శ్లోకం కంఠస్త పోటీల్లో నోనితకు ప్రథమ స్థానం

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**



భగవద్గీత శ్లోకాల కంఠస్త పోటీల్లో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు-1విలేజ్ హెల్త్ క్లినిక్ నందు సీహెచ్ఓగా పనిచేస్తున్న సౌజన్య కుమార్తె బి.నోనిత ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కన్స్కాన్సెస్ వారి సౌజన్యంతో నరస రావుపేట పట్టణంలోని బరంపేటలో ఉన్న శ్రీ శ్రీ రాధా గోవింద చంద్ర మందిరంలో భక్త ప్రహ్లాద సమ్మర్ క్యాంపు-2025 ఆధ్వర్యంలో భగవద్గీతపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. నెల రోజుల పాటు జరిగిన శిక్షణపై భగవద్గీత శ్లోకాలు కంఠస్తం, కథలు, వైష్ణవ కీర్తనలు, ఇతరత్రా అంశాలపై పోటీలను సోమవారం నిర్వహించారు. సుమారు 150 మంది బాలబాలికలు పోటీలకు హాజరయ్యారు. వీరిలో నోనిత శ్లోకాలు కంఠస్తంలో ప్రతిభ కనబరుస్తూ..ప్రథమ స్థానంలో నిలిచింది. అనంతరం ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ రూపేశ్వర చైతన్య దాస్ చేతులు మీదుగా విద్యార్థినికి జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు. ఈసందర్భంగా నోనితను తల్లిదండ్రులు సౌజన్య, సత్యనారాయణ, బంధుమిత్రులు, స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉండవల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

రాజధాని ముఖ ద్వారమైన ఉండవల్లిలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న పేకాట స్థావరంపై తాడేపల్లి ఎస్ ఐ ఎస్కె ఖాజావలి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పదిమంది పేకాటరా యుళ్లను అదుపులోకి తీసుకున్నారు. రూ.13,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. తాడే పల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజు ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## లాలుపురంలో ఆంజనేయస్వామికి పూజలు

గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు లాలుపురం పాటిమీద శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు విశేషంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకారాలను ఏర్పాటు చేశారు. దంపతులచే సామూహిక హెూమ కార్యక్రమాలను జరిపారు. సాయంత్రం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# బాల్య వివాహాలతో జీవితాలు నాశనం చేయవద్దు

**రెంటచింతల మేజర్ న్యూస్ :**

బాల్య వివాహాల ద్వారా వారి ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు వారి జీవితాలను నాశనం చేసిన వారమవుతామని పల్నాడు జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ యూనిట్ కౌన్సిలర్ కే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రెంటచింతల మండల పరిధిలోని పాలువాయి గ్రామంలో కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొబైల్స్ వినియోగించే సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలని





ఆకర్షణీయమైన ప్రకటనకు మోసపోయి ఇబ్బందులకు గురికా వద్దని సూచించారు. బాలురుతో సమానంగా బాలికలు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. రుతుక్రమ సమయంలో తీసుకోవలసిన సంరక్షణ చర్యల గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన బాలల హక్కుల గురించి ఫోక్సో చట్టం గురించి వివరించారు. శారీరక వ్యాయామం ప్రాముఖ్యత గురించి క్రీడలు ఆటల గురించి వారికి వివరించారు. లైంగిక విద్య గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల 2 సెక్టార్ సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి సిబ్బంది, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో వంతెన

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీ**



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

పెదకాకాని గ్రామం నుండి గొల్లమూడి పోవు రహదారిలో గుంటూరు ఛానల్ పై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరిందని సోమవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సంస్థలో పెదకాకాని గ్రామానికి చెందిన వసంతరావు అర్జీని అందజేశారు. ఈ వంతిన పైనుండి సీజన్ కాలంలో ధాన్యపు లారీలు, ట్రాక్టర్లు, ఇసుక లోడుతో రాకపోకలు జరుగుతాయని, గత 60 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన కావడంతో శిథిలావస్థలో చేరి ఆట ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తుందని, వెంటనే కొత్త వంచ నిర్మాణం చేపట్టాలని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు, ఆలా శ్రీను, కొండలు, బాజీ, శివ కోటేశ్వరరావు, వెంకయ్య, భవాని శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలవలో శిశువు మృతదేహం లభ్యం

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**



లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శిశువు మృత దేహం మురుగు కాలువలో సోమవారం లభ్యమైంది. లాలాపేట పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 3వ,లైన్ ఐ పి డి కాలనీ వద్ద అప్పుడే జన్మించిన నవ జాత ఆడ శిశువు మురుగు కాలువలో చనిపోయి ఉన్నదని 9వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు లాలాపేట పోలీసులు తెలిపారు. శిశువు మృతదేహం గురించి చుట్టు పక్కల వారిని విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో శిశు మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. సదరు శిశువుకు సంబంధించినటువంటి సమాచారం ఉన్న వెంటనే లాలాపేట పోలీస్ స్టేషన్లో తెలుపగలరని సిఐ శివప్రసాద్ తెలిపారు.

## ప్రజల ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కరించాలి

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**





ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో మాత్రమే పరిష్కరించాలని పోలీస్ అధికారులు సూచిం‌ారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదులు - పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలకు చట్టపరిధిలో తగిన పరిష్కారం చూపిస్తామని పోలీస్ అధికారులు భరోసా ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. అదనపు ఎస్పీ(క్రైమ్స్) కే.సుప్రజ ఫిర్యాదుదారుల వద్దకు నేరుగా వెళ్లి వారి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు(అడ్మిన్) రమణమూర్తి, కే.సుప్రజతో పాటు ట్రాఫిక్ డిఎస్పి రమేష్ , ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, వెస్ట్ డిఎస్పీ అరవింద్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో షెడ్ల నిర్మాణం

## ఏపీవో మేరీ గ్రేస్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

పాడి రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం పశువుల షెడ్లు నిర్మాణానికి ముందుకు వచ్చింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లోనే పసువుల రైతులు జాబు కార్డు కలిగి ఉన్నవారు పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టవచ్చు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు పిడుగురాళ్ల మండలంలో 25 పశువుల షెడ్లు శాంక్షన్ అయినవి. 20 మంది రైతులు పశువుల షెడ్లు నిర్మించుకున్నారు. 1, బేస్మెంట్ లెవెల్ లో ఉంది. 1, రూపు లెవెల్ లో ఉంది. జానపాడు, కామేపల్లి, కరాలపాడు ఈ మూడు గ్రామాలలో షెడ్లు నిర్మించలేదు. గరిష్టంగా పశువుల షెడ్లకు రూ.2,30,00 వేల వరకు మంజూరు చేస్తున్నారు. పశువుల పాక విస్తీర్ణాన్ని బట్టి రూ.1,40,000/- నుండి రూ.1,60,000 వేలు మరకు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. 2,4,6 మూడు రకాల షెడ్లు పశువులకు ఎండా, వానల నుంచి కాపాడుకునేందుకు పాడి రైతులకు ఇదో చక్కని అవకాశం గా ఉపయోగపడుతుంది.

### షెడ్లకు బిల్లులు ఎలా

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు పశువుల షెడ్ల నిర్మాణం కోసం అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. వాస్తవంగా ఐదు నెలల్లో 35 నిర్మించాల్సి ఉన్నప్పటికీ 22 మంది రైతులు షెడ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. దీని నిర్మాణంలో బేస్మెంట్, లెంటల్, రూఫ్ లెవెల్ స్థాయిలు ఉంటాయి. వీటి ఆధారంగా రైతులకు బిల్లులు వస్తాయి. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈజీఎస్ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి మొత్తం బిల్లులను లబ్ధిదారులకు అందిస్తారు. కాగా ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తే బిల్లు సకాలంలో రావనే ఉద్దేశంతో అనేక మంది రైతులు పశువుల షెడ్ల నిర్మాణానికి ముందుకు రావట్లేదని తెలుస్తోంది. పిడుగురాళ్ల మండలంలో 90 శాతం మంది అన్నదాతలు ఉన్నారు. వారి వద్ద ఎడ్లు, ఆవులు, గేదెలు ఉన్నాయి. వారికి షెడ్లు అవసరమే కానీ ఆర్థిక ఇబ్బందులు వల్ల అనేకమంది ముందుకు రావటం లేదు.

### జాబ్ కార్డు, తెల్ల రేషన్ కార్డు ఉండాలి.

గ్రామీణ ప్రాంతాల్లోనే రైతులకు ఉపాధి జాబ్ కార్డుతో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. ఐదు ఎకరాల భూమి కంటే తక్కువగా ఉన్న చిన్న, సన్న కారు రైతులు అర్హులు. ఆవులు, ఎద్దులు, గేదలు మూడు కన్నా ఎక్కువగా ఉండాలి. కోళ్లు అయితే 50 కన్నా ఎక్కువగా ఉండాలి. పశువుల షెడ్డు అవసరమని గ్రామపంచాయతీ నుంచి అనుమతి, పశువులు కలిగి ఉన్నట్లు వైద్యాధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. తెల్ల రేషన్ కార్డు, జాబు కార్డు, పంచాయతీ అనుమతి పత్రం, పశు వైద్యాధికారి ధృవీకరణ పత్రాలతో ఉపాధి హామీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.

## రాష్ట్ర బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా.. కర్రా చిన్న కోటేశ్వరరావు



**గురజాల మేజర్ న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కృషితో పల్నాడు జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి చొరవతో రాష్ట్ర బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా కర్రా చిన్న కోటేశ్వరరావు అను నన్ను నియమించినందుకు పెద్దలందరికి నమస్కారాలు. గురజాల నియోజక వర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపుచున్నాను అన్నారు. మీ అందరి చల్లని దీవెనలతో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేయగలవాడను తెలిపారు.

## మండల గ్రామాల్లో పంట కాలువలను అభివృద్ధి చేయాలి : సిపిఎం పార్టీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని పంట కాలువలను బాగు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఐ. సునీతకు సోమవారం సిపిఎం పార్టీ వినతి పత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ తుమ్మపూడి నుండి చిన్న పాలెం వెళ్లే కాలువనిర్మాణంలో ఉందని సక్రమంగా పనులు జరగడం లేదని కెనాల్ నీరు విడుదల చేసిన సమయానికి హడావుడిగా నాణ్యత ప్రమాదం లేకుండా పూర్తి చేస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు నీరు నిలబెట్టే పరిస్థితి లేకుండా పోయిందని తద్వారా పంట. లు నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. చిలువూరు మీదుగా మంచికలపూడి పెనుమూలి గాంధీనగర్ వెళ్లే డిఆర్బిసి వాగు తూటి. కాడ గుర్రపు డెక్క వాగు నిండా అల్లుకుపోయి ఉందని నీరుపారుదల కాక పంట పొలాలు మునిగిపోయే పరిస్థితి ఉందని అన్నారు. గుర్రపు డెక్క కుగడ్డి మందు కొట్టించి సకాలంలో కాలువలు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మిరెడ్డి ఎం హరీష్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-** వికలాంగుల సమస్యలపై పరిష్కారం దిశగా మంచి మనస్సుతో ఉదారతను చాటుకున్న జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు వారి సమస్యలను అడిగి తెలు సుకుని, సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను పిలిచి వెంటనే పరిష్కరించాలని సూచించారు ఉన్నత అధికారులతోఫోన్ లో మాట్లాడి వారిలో భరోసా కల్పించారు.



# ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఇద్దరు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్

- రూ.14లక్షల విలువైన ఒకఆటో, ఎనిమిది ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మంగళగిరి రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్

మంగళగిరి, మేజర్ న్యూస్:

ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 14లక్షల విలువైన ఒక టాటా ఏస్ ఆటో, ఎనిమిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లు వివరాలు వెల్లడించారు. కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామానికి చెందిన కన్న గోపిఏ పిచ్చిగోపి,ఎస్.కే. సర్దార్ అనే యువకులు గత కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి సెంటర్ లో పార్కింగ్ చేసిన టాటా ఏస్ ఆటోను దొంగిలించుకుని పారిపోయారు. ఆటో యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ, రూరల్ సీఐ వై శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ నేతృత్వంలో రూరల్ పోలీసులతో బాపట్ల, చీరాల, స్టువర్టుపురం,కీసర, చిల్ల కల్లు టోల్ ప్లాజాల వద్ద తనిఖీలు చేపట్టారు. బాపట్లలోని ఒక వైన్ షాపు వద్ద సీసీ కెమెరా పుటేజిని పరిశీలించి ఒక హోటల్ లోని వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు ఇద్దరు దొంగలను సినీఫక్కీలో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14లక్షల విలువైన ఒక టాటా ఏస్ ఆటో తో పాటు ఎనిమిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మోటారు సైకిళ్ళు, ఇతర వాహనాలు ఇళ్ళ ముందు పార్కింగ్ చేసిన తరువాత తరచూ పరిశీలించుకోవాలని, అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లు విజ్ఞప్తి చేశారు.




## రైఫిల్ షూటింగ్‌లో కెఎల్ యూ విద్యార్థికి కాంస్య పతకం

తాడేపల్లి, మేజర్ న్యూస్:



ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్ షూటింగ్ ప్రపంచ జూనియర్ చాంపి యన్షిప్‌లో కె ఎల్ యూనివర్సిటీ కి చెందిన నేలవల్లి ముఖేష్ కాంస్య పతకం సాధించినట్లు వర్సిటీ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ సోమ వారం తెలిపారు. 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో 22 పాయింట్లతో ముఖేష్ ఈ పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24 నుంచి జర్మనీ లోని సుహి షూటింగ్ రేంజ్‌లో జరిగిన ఈ పోటీల్లో థామస్ క్లైమెంట్(ఫ్రాన్స్) ప్రథమ స్థానం లో నిలిచి స్వర్ణ పతకం సాధించగా, పోలెండ్ కు చెందిన విక్టర్ లూకాస్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం దక్కించుకోగా భారత్ కు చెందిన ముఖేష్ నేలవల్లి తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా ముఖేష్ నేలవల్లి కె ఎల్ యూనివర్సిటీలో బీ టెక్ సిఎస్ ఐటి 3వ సంవత్సరం చదువుతున్నట్లు డాక్టర్ కే. హరి కిషోర్ చెప్పారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారది వర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, వ్యాయామ అధ్యాపకులు ముఖేష్ ను అభినందించారు.

# అన్నదాన కార్యక్రమం

మంగళగిరి, మేజర్ న్యూస్:

నగరంలోని మిద్దె సెంటర్ శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగిన హనుమ జయంతి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి అన్న సమారాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. సుమారు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్య అతిథులుగా ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోరేపల్లి మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఆప్కో చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ హనుమ జయంతి అనంతరం ట్రస్ట్ దాతలు సహకారంతో సుమారు 10 వేల మందికి అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. హనుమంతుని ఆశీస్సులు రాష్ట్రంపై ఉండి, రైతాంగం పాడిపంటలతో అభివృద్ధి చెందాలన్నారు. అమరావతి త్వరితగతిన పూర్తయి రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుపడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ లకు హనుమంతుడు శక్తి సామర్థ్యాలు అందించాలని ఆయన అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోరేపల్లి మహేష్ మాట్లాడుతూ అన్న సమారాధన వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి అన్న సమారాధన ట్రస్ట్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కమిటీ మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, మాజీ డైరెక్టర్ పోరేపల్లి రామకృష్ణ, రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పోరేపల్లి విజయలక్ష్మి, తెలుగు మహిళా నాయకురాలు మన్నెం అనిత, ట్రస్ట్ అధ్యక్షులు పోరేపల్లి దుర్గాప్రసాద్, గౌరవాధ్యక్షులు పణిదపు శ్రీనివాసరావు, ట్రస్ట్ ప్రతినిధులు రాజశేఖర్, శివరాం ప్రసాద్, రమేష్, భాను ప్రసాద్, సాయిబాబా, దినేష్, వెంకటేశ్వరరావు, నందం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మహానాడుకు పిడుగురాళ్ల నుండి తరలిన శ్రేణులు




పిడుగురాళ్ల మేజర్ న్యూస్:

పిడుగురాళ్ల పట్టణ పరిధిలో సుమారు నాలుగు బస్సులలో పది సుమోలలో కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువజన కార్యకర్తలు రాయలసీమలోని కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పయనం అయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, పట్టణ రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, సర్వేశ్వరరావు, వడ్డవల్లి సాంబశివరావు, పిల్లి చెన్నారావు, వల్లంబట్ల నాగేశ్వరరావు, కనిగిరి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మంగళగిరి, మేజర్ న్యూస్:

అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా తెలిపారు. ఈ మేరకు నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. స్వర్గీయ ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానుభావుడు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అసోసియేషన్ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో 40 మంది మహిళా టైలర్స్ కు చీరలు జాకెట్లు, పసుపు కుంకుమలతో గౌరవించడం జరుగుతుందన్నారు. అమరావతి రాజధాని పరిధిలోని టైలర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని నాగుల మీరా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తిరువీధుల భావన్నారాయణ, బత్తూరు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, ఉపాధ్యక్షులు నల్లమోలు సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి షేక్ రజాక్, అసోసియేషన్ ప్రతినిధులు తిరువీధుల సాంబశివరావు, సయ్యద్ యూనస్, పఠాన్ నాగుల్ ఖాన్, రాజోలు వెంకట సుబ్బయ్య, తాడికొండ లక్ష్మణ పాల్గొన్నారు.

ఎమ్మార్వో ని ఎంపీడీవోని కలిసిన రైతు సంఘం నాయకులు.

ఈపూరు మేజర్ న్యూస్: వినుకొండ మండలం భారత పురం గ్రామం లో డ్రైనేజీ వ్యవస్థ లేనందున ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు మురికి నీరు ఇండ్లలోకి చేరి వస్తువులు ఆహార పదార్థాలు, ధాన్యం తడిసిపోయి చిన్న పిల్లలు వృద్ధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులను సంప్రదించడం జరిగింది.రైతు సంఘం తరపున చేకూరి సురేష్ రాజా ,రాజారావు, ముని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు వినుకొండ యమ్ ఆర్ ఓ . ని యమ్ పిడి ఓ. లను కలిసి సమస్య వివరించి పరిష్కారం కోరడం జరిగింది. యమ్ పిడి ఓ త్వరలో అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించి నిధులు కొరత వలన ఎక్కువ సమస్య ఉన్న ప్రాంతంలో పరిష్కార దిశగా ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు.



## నేటి యువత ఆద్వర్యంలో ఆర్మీ జవాన్‌కు ఘన సత్కారం

**నకరికల్లు మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన నకరికల్లు గ్రామానికి ఆర్మీ జవాన్ కొత్త వెంకట నాగార్జున ను సోమవారం నాడు "నేటి యువత" ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో నాగార్జున విధులు నిర్వహించి స్వగ్రామమైన నకరికల్లుకు విచ్చేసిన సందర్భంగా జవ్వాజి వెంకట సుబ్బయ్య,షేక్ నాగూర్ మరియు వెంకటేష్ లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఇతరుల వినాశనాన్ని కోరుకునే దుష్ట పాకిస్తాన్ ను యుద్ధంలో ఓడించి అఖండ భారతావని జోలికి పోతే చర్మం వలుస్తారని ప్రపంచానికి చాటి చెప్పిన భారత యుద్ధ వీరులకు వినమ్ర నమస్కారాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని మన నకరికల్లు గ్రామానికి మంచిపేరు తెచ్చిన నాగార్జునకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని,ఇది మన గ్రామ వాసులుగా ఎంతో గర్వకారణంగా ఉందని వారన్నారు.

## పూసపాటి కృష్ణ సూర్య కుమార్ ప్రజ్ఞ, మేధాశక్తి ప్రశంసనీయం

### - శాసనమండలి మాజీ సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు

**గుంటూరురూరల్, మేజర్ న్యూస్:**



పెద్దగా ఉన్నత డిగ్రీలు చదువుకోని పూసపాటి కృష్ణ సూర్య కుమార్ రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం ఆయన మేధాశక్తికి, ప్రజ్ఞా పాటవాలకు నిదర్శనమని మాజీ శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. 70 సంవత్సరాల వయసులో వాట్సప్ మాధ్యమం ద్వారా తన అర్థమెటిక్ ఫార్ములా తో ఎమ్మెస్ ఎక్సెల్ షీట్ ద్వారా 10, 48,574 గడులలో అంతే సంఖ్యలో కేవలం ఒక్క గంటలో జవాబులు వ్రాసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన స్థానము పొందటమే కాకుండా వారి నుండి ప్రశంసా పత్రం అందుకోవడమే కాకుండా, వాట్సప్ మాధ్యమం ద్వారా తెలుగు పద్య రచన పై వందలాదిమంది తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తు రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందిన పూసపాటి కృష్ణ సూర్య కుమార్ ను ఎమ్మెల్సీ లక్ష్మణరావు బ్రాడీపేట లోని తన కార్యాలయంలో శాలువా జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కృష్ణ కుమార్ త్వరలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా స్థానం సంపాదించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సన్మాన కృష్ణ కుమార్ మాట్లాడుతూ గత కరోనా సమయంలో ప్రత్యేక శ్రద్ధతో తాను చేసిన ప్రయోగానికి కృషికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ పూర్తిస్థాయి తృప్తి చెంది తనకు ప్రత్యేకంగా గుర్తింపు అందించారని చెప్పారు. వాట్సప్ ఫాలోయర్స్ 58 కోట్ల మంది ఉండగా ఉచితంగా 1000 మంది ఉపాధ్యాయులకు పద్యరచనపై శిక్షణ అందించానని వారిలో 500 మంది పైగా కృతార్థులయ్యారని సంతోషం, ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూసపాటి నాగమణి, యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, కళాధర్, వెలగా వినోద్, వాసుదేవ శర్మ, రాధాకృష్ణమూర్తి, ఓంకార్స్ రాము, ఏక వెంకటరామయ్య, దామరాజు రవి, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో నాలుగు క్రైస్తవ సమాధుల తోటల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి క్రైస్తవ నాయకుల విజ్ఞప్తి

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**



నగరంలో 4 క్రైస్తవ సమాధి తోటలకు స్థలాల విషయమై ప్రభుత్వం నివేదిక కోరిన లేఖను సోమవారం క్రైస్తవ నాయకులు గుంటూరు జిల్లా కలెక్టర్ ఇంచార్జ్ భార్గవతేజకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు ఏళ్లుగా, గుంటూరు నగరంలో అన్ని చర్చిలకు సంబంధించిన అన్ని క్రైస్తవ సమాధుల్లో, సమాధులను నిండిపోయి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్న వైనాన్ని, హాలో క్రైస్తవ సంస్థలు ఈనెల ఆరో తారీఖున రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మైనార్టీ సంక్షేమ శాఖ నీ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తారీఖున జిల్లా కలెక్టర్ కు మెమోను దారి చేసి తక్షణమే నివేదికను పంపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాలను, డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్ బాబు, మద్దు ప్రేమ జ్యోతి బాబు, ఎస్ శరత్ బాబు, బదుగు రత్నకుమార్, పాస్టర్ చింతా బత్తిని బాబురావు, ఆగనాటి ఆంటోనీ, ఏఐసివైఏ నాయకులు గద్దం సురేష్ గ్రీవెన్స్ లో ఇన్చార్జి కలెక్టర్ కి సమర్పించారు. అయితే 8వ తారీఖున జిల్లా కలెక్టర్ కు సమర్పించిన లేఖ మేరకు, జిల్లా కలెక్టర్ మే 24 వ తారీఖున గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు రాసిన లేఖను గుంటూరు మున్సిపల్ కమిషనర్ ని కలిసి త్వరితంగా సర్వే జరిపి నివేదికను ప్రభుత్వానికి పంపే ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా ఒకే సమాధులలో నలుగురు శవాలను పూడ్చిపెట్టే దయనీయ పరిస్థితులలో క్రైస్తవ సమాజం ముందుకు సాగుతుందని గతంలో ప్రభుత్వాలు దీనిపై స్పందించక పోవడం బాధాకరమని నూతన కూటమి ప్రభుత్వంలో దీనిపై ప్రత్యేక దృష్టి సారించి క్రైస్తవుల అత్యధికంగా నివసించే గుంటూరు మహా పట్టణంలో నాలుగు వైపుల నాలుగు సమాధుల తోటలు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం త్వరితగతిన కృషి చేయాలని కోరారు. ఇదే సమయంలో జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను క్రైస్తవ నాయకులు కలిసి సమస్యను వివరించగా దీనిపై త్వరలోనే తాను సమీక్షించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చి ఆర్.సి.యం చర్చి నుంచి వచ్చిన, దళిత క్రైస్తవులు అనేకమంది పాల్గొన్నారు.

## కడప టిడిపి మహానాడుకి 10 లక్షల రూపాయలు విరాళం

### - ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**



కడపలో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ పసుపు పండుగ మహా నాడు 2025కి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,దేగల ప్రభాకర్ 10 లక్షలు రూపాయలు విరాలాన్ని చెక్కు రూపంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంద చేశారు. ఈ సందర్బంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు నిర్వహించడం ఇదే మొదటిసారని తెలిపారు.కడప గడ్డపై మొదటి సారిగా జరుగుతున్న టీడీపీ మహానాడును చరిత్రలో నిలిచిపోయేలా జరుగుతుందన్నారు.

కడప జిల్లాలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయ వంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ప్రతీ కార్యకర్తకు ఇది గర్వకారణమైన మహానాడు కావాలన్నారు.రాష్ట్ర నలుమూలల నుండి కడప వచ్చే వారికి వసతి,భోజన ఏర్పాటులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. సోమవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏరియా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావే శానికి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్, యార్లగడ్డ వెంక టేశ్వ రరావు, జాలాది జాన్ బాబు, ముసునూరి సుహాస్, చిన్ని సత్యనారాయణ, నందం బ్రహ్మేశ్వరరావు, బత్తురి మోహనరావు, గోహర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలకు స్వస్తి పలకండి : యాగంటి

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఇకనైనా హత్య రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు అందరు సహకరించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు కోరారు. సోమవారం ఆయన మాచర్ల లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హత్య రాజకీయాల వలన అభివృద్ధి కుంటు పడటంతో పాటు,అనేక కుటుంబాలు రోడ్డును పడతాయి అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు... గుండ్లపాడు లో జరిగిన జంట హత్యలు బాధాకరమన్నారు. హత్య చేసిన వారితోపాటు హత్య కాబడిన కుటుంబాల పరిస్థితి ఏమిటన్న విషయం ఒక క్షణం ఆలోచిస్తే జరిగిన నష్టం అర్థమవుతుంది.అని క్షణికావేశంతో చేస్తున్న హత్యలు ఎన్నో కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న విషయం ఇకనైనా తెలుసు కోవాలని హితవు పలికారు.. ఆధిపత్యం కోసం, మరియు నాయకుల మెప్పుకోసం ఒకరినొకరు హత్యలు చేసుకుంటూ పోతే నష్టపోయేది మీ కుటుంబాలే. ఎటువంటి సమస్యలు ఉన్న కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం అవుతాయని ప్రతి ఒక్కరు గమనించాలి అని అభివృద్ధిలో వెనుకబడిన మన మాచర్ల ప్రాంతాన్ని మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు ఈ హత్యాకాండ వల్లన కుంటుపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా మాచర్ల ప్రాంతంలోనే ఈ హత్య రాజకీయాలు జరుగుతుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా



హత్య రాజకీయాలు ప్రోత్సహిస్తు న్నవారు మానుకోవాలని కోరారు. హత్య రాజకీయాలు మానుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా నంద రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.పల్లెల్లో రక్తషిక్తం కావడం వలన భయాందోళనలో ప్రజలు ఉండడంతో పాటు అభివృద్ధి పనులు జరగమన్నారు. వెనుకబడిన మాచర్ల ప్రాంతంలో విద్యాపరంగా గణనీయ మార్పులు వచ్చి పిల్లలు మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడుతున్న విషయం పెద్దలు గుర్తించాలని కోరారు. గ్రామస్థాయిలో రాజీ పడేందుకు అవకాశం లేకపోతే పై స్థాయిలో పెద్దలు చాలామంది ఉంటారు.ఫ్యాక్షనిజం జోలికి వెళ్లి హత్య రాజకీయాలు చేసుకుంటే పోలీస్ స్టేషన్లో కోర్టులు చుట్టూ తిరిగి సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుంది.అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధిలో పోటీ పడలేకనే రాజకీయంగా ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం హత్య రాజకీయాలు చేసుకోవడం ఇకనైనా మానుకోవాలని సూచించారు.

## వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షులుగా కుంచాల కృష్ణ కిషోర్



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షులుగా మంగళగిరి కి చెందిన కుంచాల కృష్ణ కిషోర్ ను ఎన్నుకున్నారు. సోమవారం నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ రాష్ట్ర కార్యాలయం ఆవరణలో కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి పనిచేసిన అధ్యక్షులు తురక రామారావు ని వ్యవస్థాపన అధ్యక్షులుగా, తురక లవ కుమార్ ని గౌరవ అధ్యక్షులుగా, కుంచాల కృష్ణ కిషోర్ ని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కుంచాల కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది ఉన్న వడ్డెరలను ఆరు లక్షల మాత్రమే చూపిస్తున్నారని, దానివల్ల వడ్డెర జాతి ఎంతో నష్టపోతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వడ్డెరలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారే తప్ప రావలసిన రిజర్వేషన్ ఫలాలు ఇవ్వడం లేదని, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి చట్ట ప్రకారం 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని రానున్న రోజుల్లో ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు పల్లపు శ్రీనివాస్, మీనిగ ఆంజనేయులు, ఉప్పు మహేష్, ఉప్పు ఏడుకొండలు, వంటిపులి సుధాకర్, శ్యాము, పూర్ణచంద్ర, కొమర వెంకటేష్, తన్నీరు రాము, తదితర వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రం అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కారుణ్య నియామకంలో భాగంగా కొటికల సాల్మన్ రాజు , రుంజల రవి సాగర్ , పద్మ సాయి నిఖిల ముగ్గురికి వ్యవసాయ శాఖలో జూనియర్ ఆఫీసు అసిస్టెంట్లుగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అందించారు. నిబంధనల మేరకు వారికి కేటాయించిన శాఖలో డ్యూటీకి రిపోర్ట్ చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, డిఆర్ఓ షేక్. ఖాజావలి, స్టెఫ్ సిఇఓ ఆర్. చంద్రముని, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డ్వామా, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, విజయలక్ష్మీ, ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య , డిఎస్ డబ్ల్యూ ఎస్ మోహన్, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, సిపిఓ శేషశ్రీ, ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున అనుమానాస్పదంతో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పాత గుంటూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు మోదిలియార్ సాయి కుమార్ (24) తండ్రి కృష్ణ, తెలగ కులం, జానినిత్యంజయ నగర్, 2వ లైనుకు చెందిన సాయికుమార్ మద్యానికి బానిస అయ్యి తరచూ భార్యతో గొడవ పడుతూ, మద్యం త్రాగవద్దని భార్య, తల్లి చెప్పిన వినకుండా మద్యం త్రాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడగా, భార్య ఆమె తల్లి ఇంటికి వెళ్ళగా అర్ధరాత్రి ఇంట్లో ఎవరు లేని సమయం లో తన ఇంట్లో సీలింగ్ కి ఉన్న ఇనుపరాడ్డుకి బెడ్ షీట్‌తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పాత గుంటూరు సీఐ తెలిపారు. తల్లి మోదిలియార్ లక్ష్మి భర్త కృష్ణ ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పాత గుంటూరు సిఐ కె వెంకట ప్రసాద్ తెలిపారు.

# మరుగుదొడ్ల నిర్మాణం సామాజిక బాధ్యత

- కాలేజీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- ప్రభుత్వ మహిళా కాలేజీలో రూ.60 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి
- ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మరుగుదొడ్ల నిర్మాణం మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని రాజావారితోట ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్మించిన 39 టాయిలెట్లను ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.38 లక్షలు, ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫీజు ఫండ్ మ నుంచి రూ.25 లక్షలతో ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ బాలికల విద్యాలయాలలో టాయిలెట్ల నిర్మాణం అనేది బాధ్యతగా తీసుకున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే మ లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో విద్యాలయాలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. జూనియర్ మహిళా కళాశాలలో ఎన్నో ఏళ్లుగా అసౌకర్యాలలేమి కనిపిస్తోందని, ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందించామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించుకోవడంతోపాటు ప్రత్యేక ఫీజు ఫండ్ ద్వారా సుమారు 60 లక్షలతో 39 టాయిలెట్ల నిర్మాణానికి పూర్తి చేశామని చెప్పారు. తిరిగి కళాశాల ప్రారంభమయ్యే సమయానికి టాయిలెట్లు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ విషయంలో కళాశాల యాజమాన్యం కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యా విధానాలలో సమూల మార్పులు చేపట్టినట్టు తెలిపారు. ఇవి విద్యార్థుల జీవన ప్రగతికి బాటలు వేసే విధంగా ఉండబోతున్నాయని తెలిపారు. గుంటూరు నగరంలో అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక శాఖ కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత డివిజన్ అధ్యక్షులు జీజ, ప్రిన్సిపాల్ సునీత, ఆర్ఐఓ జుబేర్, కోట పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి సమస్యను పరిష్కరించిన పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను. నిర్వహించారు. అందులో భాగంగా ప్రజా సమస్య పరిష్కార వేదికలో వీల్ చైర్‌లో వచ్చిన బొల్లాపల్లి మండల వాసి ఎం.సుధాకర్ దివ్యాంగుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరయ్యారు. సదరు విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు స్వయంగా ఎం సుధాకర్ వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే విధంగా తన ఉదారతను చాటుకున్నారు. అందులో భాగంగా సంబంధిత సేర్ఫ్ సి ఈ ఓ తో ఫోన్లో మాట్లాడి ఎం సుధాకర్ పింఛను సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మానవతా దృక్పథంతో సుధాకర్ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఝాన్సీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. రవి తదితరులు పాల్గొన్నారు



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
ఆళ్ల వీరభద్రరావు(భద్రం) — గుంటూరు జిల్లా క్రైం రిపోర్టర్ సెల్ : 9848411984
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ — చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ — గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ — తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.